https://teluguislam.net



# ఉపోద్ఘాతము

ఈ పుస్తక సంకలనకర్త ముహమ్మద్ ఇఖ్బాల్ కైలానీగారు. ఆయన లాహోర్ గవర్నమెంట్ కాలేజ్ యందు M.Sc. కెమిస్ట్రీలో పూర్తిచేశారు. ప్రస్తుతం రియాధ్ లోని అల్ మలిక్ సఊద్ యూనివర్శిటీ యందు ఇంజనీరింగ్ కాలేజిలో కెమిస్ట్‌గా పనిచేసి రిటైర్డ్అయినారు. ఆయన ఇప్పటి వరకు ఉర్దూలో 23పుస్తకాలు ప్రచురించారు. వాటిలో 12పుస్తకాలు తెలుగులో అనువాదం చేయబడ్డాయి. మరి కొన్ని ఇతర భాషలలో అనువాదం చేయబడ్డాయి. ఆయన శైలి సాటిలేనిది మరియు అందరికి అర్థమయ్యేలా ఉంటుంది. అసలు గొప్ప విషయమేమిటంటే సర్వవర్గాల వారికి, వివిధ భేదాభిప్రాయాలు గలవారికి అందరికీ ఇది స్వీకారయోగ్యమైన పుస్తకం. ఎందుకంటే సర్వాచార విషయాలు ఖుర్ఆన్ మరియు హదీసుల ఆధారంగా ఇవ్వబడినవి.

ఇస్లాం ధార్మిక విషయాల గురించి నాకు అతికొద్ది జ్ఞానమే ఉంది. కాలేజి విద్యతోపాటు ఒక సామాన్య ముస్లిం వలే నమాజ్ ఉపవాసాలు పాటించేవాడిని, కాని ఇస్లాం ధార్మిక విద్యపట్ల శ్రద్ధచూపలేకపోయాను. పైన పేర్కొన్న పుస్తకాలు చూసిన తర్వాత ధార్మిక సిద్ధాంతాలను అర్థంచేసుకోవటం అతి సులభమనిపించింది. అంతేకాక ప్రవక్త ముహమ్మద్ (ﷺ) గారి ప్రవచనాలు చదువుతుంటే ఒక విధమైన సంతృప్తి మరియు మనశ్శాంతి కలుగసాగింది. ఆ పుస్తకాలు నా జీవిత రేయింబవళ్ళను, నా ఆలోచనా సరళిని పూర్తిగా మార్చివేశాయంటే అతిశయోక్తి కాజాలదు. ప్రస్తుత పుస్తకం జనాజెకే మసాయిల్ చదవటం వల్ల మరణాంశ విభాగ విషయాలు తెలియటమే కాక పరలోక చింత కూడ జనిస్తుంది.

ఈ పుస్తకంలో ఇస్లాం ఆదేశాలను వివరించిన విధానం ఇంతకుముందేపుస్తకంలోనూ చూడలేదు. జనాజా ఆదేశాలు ఈ పుస్తకం ఇదివరకే ప్రచురించబడినది. దాని ప్రాముఖ్యతను గాంచి మరల ప్రచురించాలని సంకల్పం కలిగింది. కావున ప్రస్తుతం హదీస్ పబ్లికేషన్స్ హైదరాబాద్-18, ఇండియా దాన్ని ప్రచురించే భాగ్యానికి నోచుకుంది. గౌరవనీయులైన మాతండ్రి హాఫీజ్ ముహమ్మద్ అబ్దుర్రవూఫ్ ఉమరి గారు ఈ పుస్తకం పునర్విచారంగావించారు. అల్లాహ్ ఈ పుస్తకాన్ని స్వీకరిస్తూ దాన్ని సర్వదా స్వీకారయోగ్యం చేయుగాక-ఆమీన్. దీని కృషి యొక్క పుణ్యఫలం నా తల్లిదండ్రులకు మరియు వారి తల్లిదండ్రులకు కూడ ప్రసాదించుగాక ఆమీన్. పాఠ్య మహాశయులు మాకొరకు ప్రార్థించ మనవి.

అల్లాహ్ మా ప్రచురణ సంస్థయైన ఇషా అత్ హదీస్‌లో మరొక కృషి సంకల్పశుద్ధితో పూర్తి స్థిరత్వంగా పనిచేయ అనుగ్రహింపుము. మా పుస్తకాలు అందరికీ ఉపయోగపడునట్లును గ్రహింపుము. మరియు మాపుస్తకాలప్రచరణలో సహకరించిన వారందరికీ మోక్షం ప్రసాదించుము ఆమీన్.

ఇండియాలో షిర్క్ ఎక్కువగా ప్రబలి ఉంది. అనేకమంది ముస్లింలు విశ్వాసాలు కార్యకలాపాలు షిర్క్‌తో నిండివున్నాయి. దీనికొక పెద్ద కారణమేమిటంటే మన ముస్లింల సోదరులు ఇతరులు రాతి విగ్రహాల నుండి ఆవుల వరకు అతి చిన్న పెద్ద వస్తువులను పూజించటం వారు చేసేది హీన్యకార్యమని, తాము తమ పెద్దల (చనిపోయినవారి) సమాధులనలంకరిస్తూ, వాటికి మొక్కుబడులు చెల్లిస్తూ వాటికి సేవచేస్తే అదిఘనకార్యమవుతుందని, తప్పుకాజాలదని

https://teluguislam.net



భావిస్తుంటారు. కొందరు యూసఫ్‌బాబాగారి సమాధి వద్ద తమ కోర్కెలు తీర్చమని వేడుకుంటున్నారు. మరికొందరు జహంగీర్ పీఠం గారి సమాధి దగ్గర సాష్టాంగాలు పడుతున్నారు. మరికొందరు యాషేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ " షైఅన్ లిల్లాహ్ " అంటూ జపం చేస్తున్నారు. మరికొందరు ఖాజా గరీబ్ నవాజ్ – అజ్‌మీర్ గారే తమ దాత మరియు రక్షకుడని విశ్వసిస్తున్నారు – కాని అల్లాహ్ దాసులమై మనకందరికి వరాలిచ్చువాడు, రక్షించువాడు, ప్రసాదించువాడు అల్లాహ్ ఒక్కడే. ఆయనకెవరు సాటిలేరు.

పక్షపాతాన్ని విడ్చి ఈ పుస్తకాన్ని చదివేవారు యిందులోని సత్య ప్రవచనాలను చూసి తమ తప్పుడు విశ్వాసాలను సరిదిద్దుకుంటారని మాకు నమ్మకముంది. ఆంధ్రప్రాంతంలో అనేకమంది మాతృభాష ఉర్దూ ఉన్నా ఎక్కువగా మాట్లాడే భాష తెలుగు కాబట్టి దీన్ని తెలుగులో కూడా ప్రచురించ సంకల్పించాము. దీనివల్ల అనేకమంది లాభం పొంది తమ విశ్వాసాలను, కార్యకలాపాలను సరిచేసుకోగలరు. అల్లాహ్ అనుగ్రహం పొందటానికే ఈ ప్రయత్నాలు చెయుచున్నాము. మా ప్రయత్నం వల్ల కొందరైనాసరే షిర్క్ మరియు కుఫ్ర్ యొక్క అంధకారాల నుండి బయటపడి తౌహీద్ మరియు సున్నత్‌ల సన్మార్గాన్ని స్వీకరిస్తే అల్లహ్ సమక్షాన మా ప్రయత్నాలు సఫలం మరియు స్వీకారయోగ్యమయ్యాయని సంతసిస్తాము.

అల్లాహ్ – ముహమ్మద్ ఇఖ్బాల్ కీలానీ గారికి ప్రవక్త ముహమ్మద్ (ﷺ) గారి హదీసులను సులభమైన రీతిలో వివరించి ప్రచురించడానికి సంకల్పశుద్ధితో కూడిన అనుగ్రహం ప్రసాదించు గాక : ఆమీన్.

ఈ ఇషా అతె హదీస్ కార్యక్రమములో మేమే సర్వత్రా సహకరించగలమని ఆయనకు హామీ ఇస్తున్నాం. ఈ పుస్తక ప్రచురణ విషయములో ప్రోత్సహించి సహకరించిన వారందరికి మా కృతజ్ఞతలు. అల్లాహ్ తన దయతో వారినను గ్రహించివారి సహకారానికి సత్ఫలమిచ్చి వారికి మోక్షము ప్రసాదించుగాక ఆమీన్.

గౌరవనీయ పాఠకులార ! అల్లాహ్ మాకు భవిష్యత్తులో కూడా షిర్క్ మరియు కుఫ్ర్ యొక్క అంధకారములను దూరం చేసి ఖుర్‌ఆన్ మరియు సున్నత్‌ల గొప్పతనాన్ని చాటుతూ వాటి ప్రచారం చేసే ధైర్యం మరియు అనుగ్రహం ప్రసాదించమని అల్లహ్‌ను ప్రార్థించండి.

ఈ పుస్తకం దాదాపు ఇరవై ఐదు సంవత్సరాల ముందు ఉర్దూ మరియు తెలుగులో రచించబడినది. కాని దాంట్లో కొన్ని జయీఫ్ హదీసులు ఉన్నాయి. అల్‌హమ్దులిల్లాహ్ ఇప్పుడు అల్లామా నాసిరుద్దీన్ అల్బానీ (రహ) గారి పరిశోధన ఆధారంగా జయీఫ్ హదీసులు తొలగించబడినవి. మరియు హదీసు నెంబర్లు ఇవ్వటం జరిగినది.

చివరిలో నేను మామొత్తం స్నేహితులందరికి నాహృదయపూర్వకమైన ధన్య వాదములర్పించుచున్నాను. ఎవరైతే ఈ హదీను ప్రకాశన సందర్భములో ఎట్టివిధమైనను సహకరించినారు. అల్లాహ్ మనలనందరిని ఈ సేవా కృషీ స్వీకరించి ప్రళయదినాన పాపముల రక్షణకై సాధనమగు గాక! ఆమీన్.

మొదట నేను ఈ పుస్తకాన్ని శ్రీసయ్యద్ సిరాజుద్దీన్ హిందీ విద్వాన్ అధ్యాపకుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబునగర్ ప్రూఫ్‌రీడింగ్ మరియు సరిదిద్దడంయందుకూడ

https://teluguislam.net



వీరిసహాయంగై కొనబడింది. సంపూర్ణ కావ్యరూపం దాల్చుటయందు వీరి కృషి అత్యంత ప్రశంసనీయం. అల్లాహ్ వీరికి తగు పుణ్యఫలమొసంగి ఈ కార్యంను వీరి మోక్షసాధనం చేయుగాక! ఆమీన్.

వమా తాఫీఖి ఇల్లబిల్లాహి అలైహితవక్కల్తు వఇలైహి ఉనీబ్.

అబ్దుర్ రహమాన్ అనస్,
అజీజుర్ రహ్మాన్ యూనుస్
80/11-129E-17,
అబ్బాస్ నగర్,
కర్నూలు జిల్లా.
1430 హి॥ శ